
కులకచర్ల మండల కేంద్రంలో పారిశుధ్య కార్మికులను సన్మానించిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు


చౌడాపూర్ మండలం మక్తవెంకటాపూర్ గ్రామంలో రోడ్లను శుభ్రం చేస్తున్న గ్రామస్తులు


కొడంగల్: ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు


వికారాబాద్‌లో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్

# ఘనంగా గాంధీ జయంతి

■ పారిశుధ్య కార్మికులకు సన్మానం ■ రోగులకు పండ్లు పంపిణీ ■ వీధులను శుభ్రం చేసుకున్న గ్రామస్తులు

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం వికారాబాద్ జిల్లావ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ఘనంగా నివాళులు అర్పించారు. పరిగిలోని మహాత్మాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు వికారాబాద్ గాంధీ పార్క్‌లోని విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల పూలమాల వేసి నివాళులర్పించారు. కొడంగల్ మున్సిపల్ కార్యాలయంలోని శానిటేషన్ సిబ్బందిని మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. కొడంగల్ లయన్స్ క్లబ్ సభ్యులు సీహెచ్‌సీ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. చౌడాపూర్ మండల పరిధిలోని మక్తవెంకటాపూర్ గ్రామంలో శ్రమదానం నిర్వహించారు. గ్రామంలో వీధులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మహాత్ముడి జీవితం ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని, ఆయన ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

–న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ


కులకచర్ల మండల కేంద్రంలో పారిశుధ్య కార్మికులను సన్మానించిన ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు


పెద్దేముల్ మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గ్రామ పెద్దలు, యువకులు, నాయకులు


వికారాబాద్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారమేశ్ తదితరులు


పరిగి, అక్టోబర్ 2 : రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లోని నివాసంలో బుధవారం పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి పరామర్శించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి ఇటీవల మృతిచెందాడు. పురుషోత్తంరెడ్డి చిత్రపటం వద్ద ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి పుష్పాలు ఉంచి నివాళులర్పించారు.

## ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి

పూడూరు, అక్టోబర్ 2 : నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తునట్లు ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పూడూరు మండలం రాకంచర్ల గ్రామంలో రూ.2లక్షలతో ఐమాక్స్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూడూరు మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీలకు బీటీ రోడ్లు నిర్మాణం పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం అర్హుల లబ్ధిదారుల ఎంపిక చేయనున్నట్లు వివరించారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంట య్య, యాదయ్య, పరశురాం,టి.సాయన్న, రాజు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మండల నాయకులు


డీసీసీబీ డైరెక్టర్‌గా ఎన్నికైన కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

కులకచర్ల, అక్టోబర్ 2 : తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి తన సొంత గ్రామమైన కులకచర్ల మండలం తిర్మలాపూర్ గ్రామానికి రావడంతో మండలానికి చెందిన పలువురు నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు..డీసీసీబీ డైరెక్టర్‌గా ఎన్నికైన కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్యను ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సన్మానిం చారు. తిర్మలాపూర్ గ్రామానికి చెందిన యువకుడు ఉత్తమ్‌కుమార్‌గౌడ్ అరుణాచలం నుంచి, తెచ్చిన ఇసుకతో తయారు చేసిన మనోహర్‌రెడ్డి చిత్రపటాన్ని బహూకరించారు. దీనికి గాను ఎమ్మెల్యే స్పందిస్తూ చిత్రపటం చాలా బాగుందని సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని కూడా అందజేయాలని తెలిపారు. ఎమ్మెల్యేను కులకచర్ల మాజీ సర్పంచ్ డాక్టర్ జానకీరాం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పీఏసీఎస్ డైరెక్టర్ కొండయ్య, నర్సింహులు, మాజీ ఎంపీటీసీ రాంలాల్, వివిధ గ్రామాల యువకులు, నాయకులు ఉన్నారు.

## వృద్ధుడిని ఇంటికి చేర్చిన అమ్మా నాన్న ఫౌండేషన్



కొడంగల్, అక్టోబర్ 2: మానవ సేవే మాధవ సేవ అంటూ అమ్మా నాన్న ఫౌండేషన్ సభ్యులు పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అనాథలకు అండగా నిలుస్తూ వారికి తోచిన విధంగా సహాయాన్ని అందిస్తున్నారు. బుధవారం స్థానికంగా రోడ్డు పక్కన మతి స్థిమితం కోల్పోయి ఉన్న వ్యక్తిని గుర్తించి చేరదీశారు. కోస్గి మండల పరిధిలోని చెన్నారం గ్రామానికి చెందిన భీమప్పగా వృద్ధుడి ఆచూకీని తెలుసుకొని క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో వృద్ధుడి కుటుంబ సభ్యులు అమ్మానాన్న ఫౌండేషన్ సభ్యులకు, పోలీసు సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ఉపాధి హామీ పనులకు దరఖాస్తు చేసుకోవాలి


గ్రామ సభను ఉద్దేశించి మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి నర్సింహారెడ్డి

పెద్దేముల్,అక్టోబర్ 2: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టబోతున్న 266 రకాల పనులకు రైతులు, గ్రామ ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని పెద్దేముల్ గ్రామ పంచాయతీ ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి నర్సింహా రెడ్డి కోరారు.బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై,గ్రామ సమస్యలపై, 2025–26 ఆర్థిక సంవత్సరానికి జీపీడీపీ యాక్షన్ ప్లాన్‌పై గ్రామస్తులతో గ్రామ సభను నిర్వహించి పలు అంశాలను చర్చించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు జితేందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, డీవై నర్సింహులు, వడ్ల ఆనందం, రవిశంకర్, కిషన్‌రావు, రియాజ్, సత్తార్‌ఖాన్, నయీం, వెంకటప్ప, రాములు, బందెప్ప, ఫయాజ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు .కాగా గతంలో పెద్దేముల్ మేజర్ గ్రామ పంచాయతీకి పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన భాస్కర్ గౌడ్‌పై చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం గ్రామ పంచాయతీలో జరిగిన గ్రామ సభలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన



పెద్దేముల్, అక్టోబర్ 2 : మండల పరిధిలోని గోపాల్‌పూర్ గ్రామంలో బుధవారం గ్రామస్తులకు సీసీ కెమెరాల వినియోగంపై ఎస్‌ఐ గిరి అవగాహన కల్పించారు. ఒక్కొక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని 365 రోజులు పనిచేస్తాయన్నారు. నేరాలను అదుపు చేయడానికి, గ్రామాన్ని సురక్షితంగా ఉంచడానికి సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు, గ్రామ పెద్దలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత ముందుకు రావాలని కోరారు.అనంతరం గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరిస్తామని గ్రామస్తులు ఎస్‌ఐ కె.గిరికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది బాల్‌రాజ్ గౌడ్, జగన్, మురళి పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నోటీసులు

పరిగి, అక్టోబర్ 2 : దుకాణాల్లో నేరాల నియంత్రణ, దొంగలు, దోషులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని, అందువల్ల వ్యాపారులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పరిగి ఎస్‌ఐ సంతోష్ కుమార్ కోరారు. ఈ మేరకు బుధవారం పరిగి పట్టణంలోని పలు దుకాణాల యజమానులకు ఎస్‌ఐ నోటీసులు అందజేశారు. నేర పరిశోధన, నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాధాన్యం పెరిగిందని, సీసీ ఫుటేజీల ద్వారా దోషులను గుర్తించి, గంటల వ్యవధిలోనే పట్టుకోగలుగుతున్నామని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గుతుండడంతో వ్యాపార సముదాయాలలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాల్సిందిగా సూచించారు.

## రేపటి నుంచి క్రికెట్ టోర్నమెంట్

పెద్దేముల్, అక్టోబర్ 2 : ఈ నెల నాలుగో తేదీ నుంచి పెద్దేముల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో 'చిట్టెపు ప్రకాశ్‌రెడ్డి మోమోరియల్ క్రికెట్ టోర్నమెంట్'ను మండల స్థాయిలో నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు, చిట్టెపు ప్రకాశ్‌రెడ్డి తనయుడు సి.రాఘవేందర్ రెడ్డి బుధవారం తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల మూడో తేదీన సాయంత్రం 4 గంటల వరకు తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. టోర్నమెంట్ ఆర్గనైజర్లుగా సీహెచ్.వెంకటేశ్ (9966952810), ఎండీ. మతీన్ (8897212876), ఏ. అఖిల్, తన్వీర్‌లు వ్యవహరిస్తారని,మరిన్ని వివరాలకు సంప్రదించాలని సూచించారు.

## పారిశుద్ధ్యం, పచ్చదనంపై శ్రద్ధ వహించాలి

పరిగి, అక్టోబర్ 2:గ్రామాలలో పారిశుద్ధ్యం, పచ్చదనంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పరిగి ఎంపీడీవో ఎం.ఎ.కరీం సూచించారు. బుధవారం పరిగి మండలంలోని సుల్తాన్‌పూర్‌లో జరిగిన గ్రామసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పారిశుధ్య పనులు చేయించడం ద్వారా పరిశుభ్ర వాతావరణం ఏర్పడుతుందన్నారు. పచ్చదనం పెంపుతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందన్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి పనులు, ప్రజాపాలన, మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, జాతీయ ఉపాధిహామీ పథకం తదితర అంశాలను వివరించారు. ఏవైనా సమస్యలుంటే ప్రజావాణిలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఈ సందర్భంగా వంటగ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేశారు. గ్రామాల్లో సైతం వంటగ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేయనున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో కరీం

## రాత్రి సమయంలో కారు బీభత్సం



పరిగి, అక్టోబర్ 2 : పరిగి పట్టణంలోని టీచర్స్‌కాలనీలో మంగళవారం రాత్రి ఓ కారు బీభత్సం సృష్టించింది. జనగామకు చెందిన శ్రీకాంత్ ఓ ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేస్తూ పరిగిలోని టీచర్స్‌కాలనీలో అద్దెకు ఉంటున్నారు. మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో మద్యం తాగి కారు నడుపుతూ వచ్చి టీచర్స్‌కాలనీలోని ఓ స్తంభాన్ని ఢీకొట్టాడు. దీంతో స్తంభం విరిగిపోయి కారుపై పడింది. కాగా ఎవరికి ఏమీ కాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని చెప్పవచ్చు. స్తంభం విరిగి పడిపోవడంతో కరెంటు సరఫరా నిలిచిపోయింది. కారు నుంచి బయటకు తీసుకువచ్చిన తర్వాత కారు యజమాని, డ్రైవర్ శ్రీకాంత్ కనీసం నిలబడలేని పరిస్థితిలో మద్యం మత్తులో ఉన్నారు. ఈ మేరకు పరిగి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు.

## అహింసామార్గాన్ని ఎంచుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి

పరిగి, అక్టోబర్ 2: ప్రతిఒక్కరూ గాంధీ చూపిన అహింసామార్గాన్ని ఎంచుకొని నడవాలని పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి సూచించారు. బుధవారం ఖైదీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా పరిగిలోని సబ్‌జైలులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ మాట్లాడుతూ పుట్టుకతో ఎవరూ నేరస్తులు కారని, వారి చుట్టూ ఉన్న పరిస్థితులు వారిని నేరస్తులను చేస్తాయన్నారు. చెడు స్నేహాలు చేయరాదని, మంచివారితో స్నేహం చేయాల్సిందిగా సూచించారు. క్షణికావేశంలో చేసే చిన్నచిన్న తప్పులు తీవ్ర నష్టాలను చేకూరుస్తాయని తెలిపారు. చిన్నచిన్న తప్పులు చేసి జైలుకు వచ్చిన వారు బయటకు వెళ్లిన తర్వాత పునరావృతం కాకుండా చూసుకోవాలని, ఖైదీలలో సత్ప్రవర్తన రావాలన్నారు. తన కోపమే తనకు శత్రువుగా పని చేస్తుందని అన్నారు. సబ్‌జైలు సూపరింటెండెంట్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ జైళ్లలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టడం జరిగిందని, నాణ్యమైన భోజనం అందించడంతోపాటు చదువు రాని వారికి చదువు నేర్పించనున్నట్లు తెలిపారు. బ్యాంకు ఖాతాలు లేని ఖైదీలకు బ్యాంకు ఖాతాలు తెరిపించడం, ఆర్థిక స్థోమత లేని వారికి న్యాయ సేవా సంస్థ ద్వారా బెయిల్ మం జూరు చేయించడం, శారీరక ఆరోగ్యం కోసం వ్యాయామం, యోగా చేయిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ముద్దాయిలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్, హెడ్ వార్డర్ విశ్వనాథరావు, వార్డర్స్ శ్రీను, పరమయ్య, హరికృష్ణ, విద్యావలంటీర్ బాబు పాల్గొన్నారు.

## ఒకరి రక్తదానం.. ముగ్గురికి ప్రాణదానం


మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డి

తాండూరు,అక్టోబర్2: ఒక వ్యక్తి చేసిన రక్త దానం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుందని డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న అన్నారు. గాంధీ జయంతిని పుర స్కరించుకొని బుధవారం తాండూరు పట్టణ కేంద్రంలోని బాలాజీ మందిర్‌లో లయన్స్ క్లబ్, మార్వాడీ యువమంచ్, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రొంపల్లి సంతోష్ కుమార్, కార్యదర్శి వీరప్రసాద్, మార్వాడీ యువమంచ్ అధ్యక్షుడు అనిల్ సార్డా, కార్యదర్శి సచిన్ రాఠీ, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు భాను ప్రసాద్, కార్యదర్శి పునీత్‌తో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## మద్యపానం నిషేధిస్తూ గ్రామస్తుల తీర్మానం



దోమ గ్రామసభలో ప్రసంగిస్తున్న ప్రత్యేక అధికారి మహేశ్‌బాబు

దోమ,అక్టోబర్ 2 : పరిగి శాసన సభ్యుడు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సొంత గ్రామమైన శివారెడ్డిపల్లి గ్రామంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో గురువారం నుంచి మద్యపానాన్ని నిషేధిస్తూ గ్రామస్తులు తీర్మానం చేయగా ఆ తీర్మానాన్ని గ్రామ కార్యదర్శి సాహెరా ఆమోదించింది. ఆ తీర్మానానికి గ్రామ సభ్యులు,యువకులు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు.ఈ తీర్మానాన్ని తిరస్కరించి గ్రామంలో మద్యం అమ్మిన వారికి లక్ష రూపాయల జరిమానా విధించనున్నట్లు తీర్మానంలో పేర్కొనడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి సాహెరా పేర్కొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



యాలాల, అక్టోబర్ 2: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్‌హెచ్‌వో శంకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఏఎస్‌ఐ రామచందర్, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ రెడ్డి, కానిస్టేబుల్ శ్రీకాంత్ యాదవ్, ఇతర సిబ్బందితో కలిసి సైబర్ నేరాలతో పాటు, షీటిమ్‌లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఏదైనా సైబర్ నేరగాని చేతిలో మోసపోయిన వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్‌కు లేదా https/cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు.

## వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

దోమ, అక్టోబర్ 2: దోమ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వన్య ప్రాణుల సంరక్షణపై అటవీ అధికారులు సోమవారం నిర్వహించిన వ్యాసరచన పోటీల ఫలితాలను బుధవారం విడుదల చేశారు. దోమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిభను చాటి ప్రశంసా పత్రాలు పొందారు. ప్రథమ బహుమతి కె సంధ్య, ద్వితీయ బహుమతి జి హరీశ్‌కుమార్, తృతీయ బహుమతి జి అంకిత్‌రావు, డ్రాయింగ్‌లో అజయ్‌కుమార్‌లు ప్రతిభను చాటగా వారికి బుధవారం వికారాబాద్ జిల్లా పాలనాధికారి సమీకృత భవనంలో జిల్లా అటవీ శాఖ అధికారి విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## త్వరలో గాంధీ నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

పెద్దేముల్, అక్టోబర్ 2 : మండల కేంద్రంలో త్వరలో గాంధీ నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని సీనియర్ నాయకుడు, తాండూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో జరిగిన గాంధీ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో చాలా మంది నాయకులు గాంధీ విగ్రహం పూర్తిగా శిథిలావస్థకు చేరి పెచ్చులు ఊడుతున్నదని ఆ విగ్రహాన్ని తొలగించి అక్కడ నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని జితేందర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. అందుకు స్పందించిన ఆయన త్వరలో నూతనంగా మండల కేంద్రంలోని గాంధీ చౌక్‌లోని ప్రధాన కూడలిలో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని, ఇదివరకే నూతన విగ్రహ తయారీకి ఆర్డర్ కూడా ఇచ్చామని, విగ్రహం తయారు కాగానే వెంటనే ఏర్పాటు చేస్తామని గ్రామస్తులు, పెద్దలకు జితేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డిని పలువురు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## పిల్లల చదువులకు ఆర్థిక సాయం

బొంరాస్‌పేట, అక్టోబర్ 2 : వివిధ కారణాలతో ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు టీవీవీ నాయకులు బుధవారం ఆర్థిక సహాయం అందించారు. బొంరాస్‌పేట మండల కేంద్రానికి చెందిన చౌదర్‌పల్లి అరుణ, మోత్కూరు భాగ్యలక్ష్మి పిల్లల చదువుల కోసం కిసాన్‌బంధు, టీవీవీ ఆధ్వర్యంలో రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని నాయకులు అందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, JALDA SHIVA SWAMY S/o JALDA MANIKYAM R/o H.No:7-55, Patel road, Shadnagar, Farooqnagar Mandal, Ranga Reddy Dist T.G., hereby declare that I have changed my name from JALDA SHIVA KUMAR (old name) to JALDA SHIVA SWAMY S/o JALDA MANIKYAM (new name).

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT :: AT :: LB NAGAR
O.S.No. 1120 OF 2022

BETWEEN:-
Kethavath Bichya ...Plaintiff
AND
Eslavath@ Kethavath Devja & Others ...Defendants

To
Kethavath Ravi Kumar, S/o. K.Thavurya, Aged about 28 years, Occ: Agriculture, R/o. H.No. 2-50, Nerellakole Thanda, Vasudevpur Village, Karthal Mandal,Rangareddy District (Proposed Respondent/ Defendant No. 18).

The plaintiff herein had filed the above suit for Declaration of title and Recovery of possession and Perpetual Injunction and declare registered documents as null and void not binding on plaintiff in respect of suit schedule property against the defendants including you as a proposed respondent/ defendant No. 18. The Hon'ble Court was pleased to order for publication of this notice that in above Suit & IA's i.e., I.A.No's 683/2023, 685/2023, 686/2023 and 687/2023 for your appearance and the matter is posted to 18-10-2024 at 10.30 a.m. Therefore you may appear before the Hon'ble Court either personally of through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law. Hence this notice.

[BY ORDER OF THE COURT]
Sd/- M/s. N.ANJANEYULU, Advocate
Plot No. 298, H.No. 4-132/38/A, Road No. 2, Shobanagar Nagar Colony, Turkayamjal, Abdullapurmet Mandal Rangareddy District-501 510, Phone: 8074818801.